వ్యాక్సిన్ పంపిణీలో తెలంగాణ ముందంజ

- టీకా విషయంలో ఎలాంటి అపోహలు అవసరం లేదు: మంత్రి హరీశ్ రావు
- చార్మినార్ యునాని ఆసుపత్రిలో బూస్టర్ డోసు పంపిణీ ప్రారంభం

మనతెలంగాణ/హైదరాబాద్ : కరోనా వ్యాక్సిన్ విషయంలో ఎలాంటి సంశయాలు అవసరం లేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్ రావు అన్నారు.వ్యాక్సిన్ పంపిణీలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని పేర్కొన్నారు. చార్మినార్ యునానీ ఆస్పత్రిలో సోమవారం ఎంఎఎల్ఏ అక్బరుద్దీన్ ఒవైసీతో కలిసి బూస్టర్ డోస్ పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మొదటగా.. హెల్త్ కేర్, ఫ్రంట్ లైన్ వర్కర్లు, 60 ఏళ్ల దాటిన వారికి బూస్టర్ డోస్ ఇస్తున్నట్లు తెలిపారు. గతంలో తీసుకున్న వారికి అదే రిజిస్ట్రేషన్‌తో వ్యాక్సిన్ ఇస్తున్నట్లు చెప్పారు. కొవిన్‌లో స్లాట్ బుకింగ్ ద్వారా నేరుగా టీకా కేంద్రానికి వెళ్లే వెసులుబాటు కల్పించినట్లు మంత్రి తెలిపారు. రెండో డోస్ వేసుకుని 9 నెలలు పూర్తయిన వారికే బూస్టర్ డోస్ ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రం లో 60 ఏళ్ల దాటిన వారు 8.3 లక్షల మంది ఉన్నట్లు అంచనా వేశామని తెలిపారు. ప్రపభుత్వం అందరికీ ఉచితంగా టీకాలు అందిస్తోందని, వ్యాక్సినేషన్‌కు ప్రజాప్రతినిధులు సహకరించాలని మంత్రి కోరారు. టీకా విషయంలో ఎలాంటి అపోహలు అవసరం లేదని తెలిపారు. మొద టి డోస్ 102 శాతం పూర్తయిందని, 15 నుంచి 18 ఏళ్ల వారిలో 38 శాతం మందికి మొదటి డోసు పూర్తి చేశామని పేర్కొన్నారు. టీకా పంపిణీలో తెలంగాణ ముందంజలో ఉందని, వ్యాక్సినేషన్‌ను వేగంగా పూర్తి చేసేందుకు యత్నిస్తున్నామని చెప్పారు. యునానీ ఆస్పత్రిలో సమస్యలపై చర్చించామని,త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. పక్షవాతం వంటి సమస్యలకు చికిత్స కోసం ఇతర రాష్ట్రాల నుంచి కూడా యునానీ ఆసుపత్రికి రోగులు వస్తుంటారని చెప్పారు. యునానీ ఆస్పత్రిలో ఖాళీల భర్తీకి రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ ఇస్తామని వెల్లడించారు. నిధుల అంశాన్ని సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా మంజూరయ్యేలా చూస్తామన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణలోనే కరోనా వ్యాక్సినేషన్ అత్యంత వేగంగా సాగుతోందని ఎంఐఎం పార్టీ ఎంఎల్ఏ అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. టీకా పంపిణీలో రాష్ట్రాన్ని ముందంజలో నిలబెట్టిన ఆరోగ్య శాఖకు అభినందనలు తెలిపారు. కొవిడ్ నియమాలు పాటించాలని ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరు కొవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. అందరూ తప్పనిసరిగా మాస్క్ ధరించి, చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని, భౌతికదూరం పాటించాలని కోరారు. టీకాపై అపోహలు వద్దని చెప్పారు.

బూస్టర్ డోసు తీసుకున్న ఎంఎల్ఏలు

బూస్టర్ డోసు పంపిణీ ప్రారంభం సందర్భంగా ఎంఐఎం పార్టీ ఎంఎల్ఎలు ముంతాజ్ అహ్మద్ ఖాన్, పాషా ఖాద్రి బూస్టర్ డోసు తీసుకున్నారు.

రైతుబంధుతో రైతన్నకు ధైర్యం

- ఎకరం పొలంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్ర రాజం
- సంబురాల్లో మునిగితేలుతున్న రైతులు

మన తెలంగాణ/న్యూస్ నెట్‌వర్క్ /హైదరాబాద్ : చేనుకు చేప.. రైతుకు రొక్కం ఇది ఒకప్పటి వ్యాపార సూత్రం.. కానీ, ఇప్పడు తెలంగాణలో మాత్రం రైతుబంధు రొక్కం.. అన్నదాతలకు ధైర్యం అన్నట్టుగా ఉంది. ఏడాదిలో రెండు పంటలకు ఎకరాకు రూ.10వేల పెట్టుబడి సాయంతో రైతాంగంలో ఎనలేని ఆనందం వ్యక్తమవుతోంది. సిఎం కెసిఆర్ రైతుల పక్షాన నిలిచి వారికి పెట్టుబడి సాయంగా ఇప్పటి వరకూ సుమారు రూ.50వేల కోట్లు అందించిన సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రైతులు ఉత్సాహంతో రైతుబంధు సంబురాల్లో మునిగితెలుతున్నారు. కెసిఆర్‌పై ఉన్న అభిమానాన్ని తమ వ్యవసాయ ఉత్పత్తులైన నవ, తృణ ధాన్యాలతో ఆకర్షణీయంగా ముఖ్యమంత్రి చిత్రాలను రూపొం దించి సంబురాలు జరుపుకుంటున్నారు. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజక వర్గంలోని నారాయణపురం గ్రామంలో జరిగిన వేడుకల్లో వ్యవసాయ శాఖ మంత్రి సిందిరెడ్డి, నిరంజన్ రెడ్డి, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఇక్కడ వందలాది ట్రాక్టర్లతో కలకొడిమ గ్రామం నుంచి నూతనకల్ వరకూ జయహో కెసిఆర్ అంటూ భారీ ర్యాలీని నిర్వహించారు. మహిళలు కోలాటాలు, మేళతాళాతలో నేతలకు స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా.. నారాయణపురం గ్రామంలో ఎకరం పొలంలో కెసిఆర్ చిత్రాన్ని రసరమ్యంగా తీర్చిదిద్దారు. 10 రోజుల పాటు 14 రకాల నవ, తృణ ధాన్యాలతో కెసిఆర్ ప్రతిరూపంతో కూడిన మొక్కలను మొలిపించారు. ఇందుకోసం 4 క్వింటాళ్ల పెసలు, 2 క్వింటాళ్ల మినుములు, 5 క్వింటాళ్ల జిలుగులు, 30 కిలోల శెనగలు, 250 కిలోల వర్మీ కంపోస్ట్, 110 కిలోల కందులు,20 కిలోల బొబ్బర్లు, 6 క్వింటాళ్ల వడ్లు, 14 క్వింటాళ్ల బియ్యం, 2 టన్నుల ఎరువు, 8 క్వింటాళ్ల మొక్కజొన్నలు, 60 టన్నుల ఇసుకను వినియోగించారు. కాగా, ఖమ్మం నగరంలో కెసిఆర్, మంత్రులు కెటిఆర్, పువ్వాడ నిలువెత్తు చిత్రపటాలకు భారీ స్థాయిలో క్షీరాభిషేకాలు చేశారు. కాగా, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం కేంద్రంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ట్రాక్టర్ నడిపి ర్యాలీలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రైతు సమితి జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు నందిగామ మండలంలో నిర్వహించిన రైతుబంధు సంబురాలకు ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మేడ్చల్ మండలంలో ఉత్సవాల్లో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొనగా.. వికారాబాద్ నియోజకవర్గం పరిగి నియోజక వర్గం రైతుబంధు వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వారోత్సవాల్లో ఎంఎల్ఏ కె మహేష్‌రెడ్డి ఎండ్ల బండ్లు, ట్రాక్టర్ల ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, రైతు వేదిక వద్ద రైతులతో కలిసి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇలా. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో రైతులు రైతుబంధు సాయం అందించిన కెసిఆర్‌కు తమ కృతజ్ఞతలు తెలుపుకుంటూ సంబురాల్లో మునిగితేలుతున్నారు.

ఉస్మానియా వైద్యులకు

అభినందనలు

మనతెలంగాణ/హైదరాబాద్ : ఉస్మానియా వైద్యులను రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అభినందించారు. క్యాథ్ ల్యాబ్ అందుబాటులోకి వచ్చిన తర్వాత అందిస్తున్న సేవల పట్ల, ఆర్థో శస్త్ర చికిత్సల పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉస్మానియా సూపరింటెండ్ డాక్టర్ నాగేందర్, కార్డియాలజీ విభాగం హెడ్ డాక్టర్ ఇమాముద్దిన్, ఆర్థోపెడిక్ సర్జరీ విభాగం హెడ్ జి.రమేష్ సోమవారం అరణ్య భవన్‌లో మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఉస్మానియాలో అధునాతన వైద్య పరికరాలతో నిర్వహిస్తున్న శస్త్ర చికిత్సల గురించి వివరించారు. 15 రోజుల క్రితం అందుబాటులోకి వచ్చిన క్యాథ్ ల్యాబ్ వల్ల ఇప్పటి వరకు 50 కరోనరీ అంజియోగ్రామ్, 30 స్టెంట్స్, 3 ఫ్లురో స్కోపి వంటి చికిత్సలు అందించినట్లు తెలిపారు. దీంతో పాటు గత నెలలో 4 తుం టి మార్పిడి, 2 మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలు చేసినట్లు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు.. ఉస్మానియా వైద్యులను అభినందించారు. ప్రభు త్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సిఎం కెసిఆర్ వైద్యారోగ్య శాఖకు పెద్ద మొత్తంలో ని ధులు కేటాయిస్తున్నారని, అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చుతున్నారన్నారు. ఈ వైద్య పరికరాలు పూర్తి స్థాయిలో వినియోగించుకొని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

మంత్రి హరీశ్‌రావుతో బాలకృష్ణ భేటీ

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి టి.హరీశ్ రావు తో ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ భేటీ అయ్యారు. అరణ్య భవన్‌లోని మంత్రి ఛాంబర్‌లో వీరు సమావేశమయ్యారు. దాదాపు 15 నిమిషాల పాటు బాలకృష్ణ మంత్రి హరీశ్ రావుతో చర్చించారు. ఈ సమావేశంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ అందిస్తున్న సేవలను, సంస్థ కార్యకలాపాలను బాలకృష్ణ ఆరోగ్య శాఖ మంత్రికి వివరించారు. బసవతారకం హాస్పిటల్ అభివృద్ధికి సంబంధించిన పలు అం శాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నుండి తగిన మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. విజ్ఞప్తికి మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో బాలకృష్ణతో పాటు బసవతారకం ఆసుపత్రిక సిఇఒ డాక్టర్ ఆర్. వి. ప్రభాకర రావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా 1,825 కొవిడ్ కేసులు

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. గడిచిన 24 గంటల్లో 70,697 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 1,825 మందికి వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. దీంతో మొత్తంగా ఇప్పటివరకు నమోదైన కేసుల సంఖ్య 6,95,855కి చేరింది. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ బులిటిన్ విడుదల చేసింది. మొత్తం కేసుల్లో జీహెచ్ఎంసీ పరిధిలో 1,042, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 201, రంగారెడ్డి జిల్లాలో 147, సంగారెడ్డిలో 51 మందికి అత్యధికంగా కరోనా సోకింది. గత 24 గంటల వ్యవధిలో రాష్ట్రంలో కరోనాతో ఒక్కరు ప్రాణాలు కోల్పోయారు. దీంతో మృతుల సంఖ్య 4,043కు చేరింది. తాజాగా కరోనా నుంచి 351 మంది కోలుకోగా, ఇప్పటివరకు 6,76,817 మంది కోలుకున్నారు. రాష్ట్రంలో రికవరీ రేటు 97.26 శాతంగా నమోదు కాగా, మరణాల రేటు 0.58 శాతంగా ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం 144,995 యాక్టివ్ కేసులు ఉన్నాయి. మరో 12,948 మంది ఫలితాలు రావాల్సి ఉంది.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయము: 27, జెకెసి సి27, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తి), ముంబయి-400051.
ప్రాంతీయ కార్యాలయము :6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082

వేలంతో కూడిన అమ్మకపు ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** వారి అధీకృత అధికారిచే స్వాధీనము చేసుకున్న ఆస్తులను పరిశీలిస్తూ రుణబకాయి మొత్తం అనగా తేది 05.01.2022 నాటికి **రూ.1,33,48,125.73** పై **(రూపాయలు ఒక కోటి ముప్పై మూడు లక్షల నలభై ఎనిమిది వేల నూట ఇరవై ఐదు మరియు పైసలు పెండ్లె మూడు మాత్రమే)** + వర్తించు రేట్ల ప్రకారం భవిష్య వడ్డీ, అనుషంగిక ఖర్చులు, చార్జీలు మరియు ఆఖరి చెల్లింపు మరియు/లేదా విడిపించుకునే తేదీ వరకు అయిన ఖర్చులు, వ్యయములు, చగిరాతో రుణగ్రహీత అయిన **1) లేట్ శ్రీ కాశి పుంగవనం తండ్రి పుంగవనం దివ్య స్వామి,** ఇం.నెం. 507, 5వ అంతస్తు, తేజా ఛాక్, పై హోమ్, నవదీప్‌పా, మాదాపూర్, హైదరాబాద్- 500081 (మరణించినందు అతని చట్టబద్ధ వారసులు) **సహ-రుణగ్రహీత : 2) శ్రీమతి పి. నారాయణమ్మ భర్త లేట్ కాశి పుంగవనం,** నెం. 3-2-756, రమ్యత్ బాగ్, ఇం.నెం. 507, 5వ అంతస్తు, తేజా ఛాక్, పై హోమ్, నవదీప్‌పా, మాదాపూర్, హైదరాబాద్- 500081 **మరియు శ్రీమతి పి. నారాయణమ్మ భర్త లేట్ కాశి పుంగవనం,** ఫ్లాట్ నెం. 97 మరియు 98, ఎఫ్‌ది-108, సాయికేవ్ అపార్ట్‌మెంట్స్, కొత్తగూడ, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ- 500032 మరియు చట్టబద్ధ వారసులు **3) శ్రీ విజయ్ పుంగవనం తండ్రి లేట్ కాశి పుంగవనం,** నెం.3-2-756, రమ్యత్ బాగ్, ఇం.నెం. 507, 5వ అంతస్తు, తేజా ఛాక్, పై హోమ్, నవదీప్‌పా, మాదాపూర్, హైదరాబాద్- 500081 మరియు **శ్రీ విజయ్ పుంగవనం తండ్రి లేట్ కాశి పుంగవనం,** ఫ్లాట్ నెం. 97 మరియు 98, ఎఫ్‌ది-108, సాయికేవ్ అపార్ట్‌మెంట్స్, కొత్తగూడ, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ- 500032. **4) మిస్ దివ్య పుంగవనం తండ్రి లేట్ కాశి పుంగవనం,** నెం. 3-2-756, రమ్యత్ బాగ్, ఇం.నెం. 507, 5వ అంతస్తు, తేజా ఛాక్, పై హోమ్, నవదీప్‌పా, మాదాపూర్, హైదరాబాద్- 500081 మరియు **మిస్ దివ్య పుంగవనం తండ్రి లేట్ కాశి పుంగవనం,** ఫ్లాట్ నెం. 97 మరియు 98, ఎఫ్‌ది-108, సాయికేవ్ అపార్ట్‌మెంట్స్, కొత్తగూడ, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ- 500032. **5) మిస్. పుష్పా పుంగవనం తండ్రి లేట్ కాశి పుంగవనం,** నెం. 3-2-756, రమ్యత్ బాగ్, ఇం.నెం. 507, 5వ అంతస్తు, తేజా ఛాక్, పై హోమ్, నవదీప్‌పా, మాదాపూర్, హైదరాబాద్- 500081 మరియు **మిస్. పుష్పా పుంగవనం తండ్రి లేట్ కాశి పుంగవనం,** ఫ్లాట్ నెం. 97 మరియు 98, ఎఫ్‌ది-108, సాయికేవ్ అపార్ట్‌మెంట్స్, కొత్తగూడ, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ- 500032. **మరియు 6) శ్రీ రాము కుమార్ పుంగవనం తండ్రి లేట్ కాశి పుంగవనం,** నివాసం నెం. 3-2-756, రమ్యత్ బాగ్, ఇం.నెం. 507, 5వ అంతస్తు, తేజా ఛాక్, పై హోమ్, నవదీప్‌పా, మాదాపూర్, హైదరాబాద్- 500081 **మరియు శ్రీ రాము కుమార్ పుంగవనం తండ్రి లేట్ కాశి పుంగవనం,** ఫ్లాట్ నెం. 97 మరియు 98, ఎఫ్‌ది-108, సాయికేవ్ అపార్ట్‌మెంట్స్, కొత్తగూడ, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ- 500032. **హామీదారు : 7) మెస్సర్స్ నారాయణ కన్‌స్ట్రక్షన్స్,** ఫ్లాట్ నెం. 304, కల్కిధాంబర్స్, ఛాక్-బి, మియాపూర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500032.

వారి నుండి మీరూ వేసుకొనుటకు ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన వేలము ద్వారా అమ్ముటకు సీలు వేసిన కవర్‌లో ఆఫర్లను కోరుతున్నారు.

సెక్యూర్డ్ ఆస్తి వివరణ

సెక్యూర్డ్ ఆస్తి వివరణ (క్రింద తెలిపిన తనఖా ఆస్తుల వివరణ)

ఆస్తి ఎ : రిజిస్టర్డ్ దాక్యుమెంట్ నెం. 4/2010 ప్రకారం కవర్ చేయబడుతూ, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, మాదాపూర్ గ్రామం, సర్వే నెం.79 (భాగం)లో ఉన్న 46,029 చ.గ.ల విస్తీర్ణం గల మొత్తము భూమిలో 78 చ.గ.లకు సమానమైన భూమి అవిభాజ్యవాటాతో పాటు ఫ్లిట్లలో 214 చ.గ.ల విస్తీర్ణమున కలిగిన ఒక కారు పార్కింగ్ లాట్ నెం.18 తోపాటు కామన్ ఏరియాతో సహా 2071 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో గల మై హోమ్ నవదీప్‌పా అపార్ట్‌మెంట్స్‌గా పిలువబడే బహుళ అంతస్తుల కాంప్లెక్స్‌లోని జిహెచ్‌ఎంసి నెం. 1-120/ ఎం/బి/607 గల తేజా ఛాక్ (ఆగ్నేయ ఛాక్ ఇది మంజూరు చేయబడిన లేఔట్ ప్రకారం ఛాక్-2గా పిలువబడుతుంది)లో 5వ అంతస్తుపై ఫ్లాట్ నెం.507 యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం :** ఖాళీ ప్రదేశం, **దక్షిణం :** ఖాళీ ప్రదేశం, **తూర్పు :** కామన్ కారిడార్ మరియు ఖాళీ ప్రదేశం, **పడమర :** ఖాళీ ప్రదేశం.

ఆస్తి-బి : రిజిస్టర్డ్ దాక్యుమెంట్ నెం. 5/2010 ప్రకారం కవర్ చేయబడుతూ, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, మాదాపూర్ గ్రామం, సర్వే నెం. 79(భాగం)లో ఉన్న 46,029 చ.గ.ల విస్తీర్ణం గల మొత్తము భూమిలోని 78 చ.గ.లకు సమానమైన భూమి అవిభాజ్యవాటాతో పాటు ఫ్లిట్లలో 214 చ.గ.ల విస్తీర్ణం, ఒక కారు పార్కింగ్ లాట్ నెం.18 తోపాటు కామన్ ఏరియాతో సహా 2071 చ.అ.ల కట్టుబడి ఏరియా విస్తీర్ణం గల మై హోమ్ నవదీప్‌పా అపార్ట్‌మెంట్స్‌గా పిలువబడే బహుళ అంతస్తుల కాంప్లెక్స్‌లోని జిహెచ్‌ఎంసి నెం.1-120/ ఎం/బి/607 గల తేజా ఛాక్ (ఆగ్నేయ ఛాక్ ఇది మంజూరు చేయబడిన లేఔట్ ప్రకారం ఛాక్-2గా పిలువబడుతుంది)లో 5వ అంతస్తుపై ఫ్లాట్ నెం. 607 యావత్తు. **సరిహద్దులు : ఉత్తరం :** ఖాళీ ప్రదేశం, **దక్షిణం :** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కామన్ కారిడార్ మరియు ఖాళీ ప్రదేశం, **పడమర:** ఖాళీ ప్రదేశం.

రిజర్వు ధర : రూ.3,39,64,400/- ధరావత్తు సొమ్ము రూ.33,96,440/- (రిజర్వు ధరలో 10%)

సదరు ఆస్తుల తనఖీ కొరకు దిగువ సంతకముదారు తన ప్రతినిధి/ఏజెంట్ ద్వారా ఔత్సాహిక కొనుగోలుదారులకు **04.02.2022వ ఉ. 11.30 గం.ల నుండి మ. 3.30 గం.ల** మధ్య ఏర్పాటు చేయబడినారు. బ్యాంక్ పనివేళలలో ఏ పని దినముననుదైననూ దిగువ సంతకముదారు తన ప్రతినిధి/ఏజెంట్ల ద్వారా ఔత్సాహిక కొనుగోలుదారులకు ఆయన విజ్ఞతకు లోబడి మరియు ఔత్సాహిక కొనుగోలుదారుల నుండి అభ్యర్థనపై తనఖీ కొరకు ఏర్పాటు చేసినారు.

సీలు వేసిన బిడ్ల కవర్ పై భాగమున **శ్రీ కాశి పుంగవనం & పి. నారాయణమ్మ (రుణగ్రహీత/ సహ రుణగ్రహీత)** వారి విషయంలో ఆస్తి కొనుగోలు కొరకు అని స్పష్టంగా తెలియజేయవలెను మరియు ఆ విధంగా బిడ్డర్లు సీలు వేసిన కవర్‌ను, **విజయవాడ** పద్ద చెల్లుబాటుగునట్లు **"కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్"** వారి పేర పైన తెలియజేయబడిన ప్రకారం బయానా కొరకు ఏదేని షెడ్యూల్ బ్యాంక్ నుండి డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్‌తో బిడ్డర్ సీలు వేసిన కవర్‌ను **"కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్" వారి అధీకృత అధికారి, 6-3-11091, 2వ అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్- 500082, ఆంధ్రప్రదేశ్, ఇండియా** వారి పేర దిగువ సంతకముదారుకు **16.02.2022వ సా. 04.00 గం.లలోగా** చేరునట్లు పంపవలెను మరియు వేలము/Inter se bidding **17.02.2022వ మ.01.00** గం.లకు నిర్వహించబడును మరియు ఆ ప్రదేశమున బిడ్డర్లు హాజరు కావచ్చును మరియు వారి ఆఫర్లను పెంపు చేసుకొనవచ్చును.

సెక్యూర్డ్ ఆస్తి వేలము/అమ్మకము నిర్ధారణ అయిన తరువాత విజేత బిడ్డరు/కొనుగోలుదారు బిడ్ మొత్తము నందు 25% (10% గాయస్థ ధరావత్తుతో సహా) అదేరోజున చెల్లించవలెను మరియు మిగిలిన బ్యాలెన్స్ 75% మొత్తము 15 రోజులలోగా చెల్లించవలెను విఫలమైనచో బిడ్డరుచే అప్పటికే చెల్లించిన మొత్తము అంతయు రద్దు చేయబడును.

నియమనిబంధనలు: (1) అమ్మకము **"ఏది ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలా మరియు ఏది ఎలా ఉన్నది అలా"** పద్ధతిపై ఇవ్వబ తెలియజేయబడిన నిబంధనలపై మరియు అమ్మకము నిబంధనలు మరియు షరతులపై అమ్మకం నిర్వహించబడును అయినప్పటికీ నిబంధనలు మరియు షరతులు మార్పులకు లేదా సవరించుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కు కలిగియుండురు. **(2)** ఇవ్వటపై పెడ్డాలు సందు నిర్దేశించబడిన సెక్యూర్డ్ ఆస్తుల వివరములు బ్యాంక్ అధీకృత అధికారికి పూర్తి సమాచారం కొరకు తెలియజేయబడినవి కాని ఈ ప్రకటనలో ఏవైన తప్పులు, పొరపాట్లు ఉన్నచో అధీకృత అధికారి ఎటువంటి బాధ్యత వహించరు. **(3)** సెక్యూర్డ్ ఆస్తి రిజర్వు ధరకంటే తక్కువ కాకుండా అమ్మబడును మరియు అధిక బిడ్డర్‌కు అమ్మకము ఖరారు చేయబడును అయినప్పటికీ అధీకృత అధికారి అత్యధిక బిడ్‌ను లేదా ఏదేని లేదా అన్ని బిడ్డు అంగీకరించుటకు కట్టుబడియుండరు మరియు ఎటువంటి ముందస్తు కారణము తెలుపకుండా ఏ బిడ్ నైనను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు పూర్తి స్వేచ్ఛ మరియు హక్కులు కలిగియుండురు. **(4)** బిడ్ దాఖలు సమయమున బిడ్డరు సంబంధిత పత్రముల ద్వారా వారి గుర్తింపు నిరూపణ దాఖలు చేయవలెను మరియు వారు ప్రాతినిధ్యం వహించు విధంగా వేలమునందు పాల్గొనుటో ప్రిన్సిపల్ ద్వారా అమలు చేయబడిన అధీకృత/ తీర్మానించిన/పవర్ ఆఫ్ అటార్నీ పగైరా కూడా దాఖలు చేయవలెను. **(5)** బిడ్డరు బిడ్డు ఎటువంటి పరిస్థితిలోనూ ఉపసంహరించుకొనుటకు అనుమతించబడదు. **(6)** ఒక వేళ బిడ్డు తిరస్కరించబడినచో డ్రైవేట్ ఒప్పందం ద్వారా ఆస్తుల అమ్మకం కొరకు ఏదేని బిడ్డరు లేదా ఇతర పార్టీలతో అధీకృత అధికారి సంప్రదింపులు జరుపవచ్చును. **(7)** రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ పన్నులు చగిరాతో కలుపుకొని అన్ని చట్టబద్ధ బకాయిలు /ఇతర బకాయిలు కొనుగోలుదారే భరించవలెను. **(8)** మున్సిపల్ పన్నుల నిర్వహణ/సొసైటీ ఛార్జీలు విద్యుత్ మరియు నీటి ఛార్జీలు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఏదేని ఇతర బకాయిలు లేదా పన్నులు విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారే భరించవలెను. **(9)** విజయవంతమైన బిడ్డరు టిడిఎస్ నిమిత్తము అమ్మకము ధరలో (అమ్మగా వచ్చిన మొత్తము నుండి) 1% చెల్లించవలెను మరియు అధీకృత అధికారికి టిడిఎస్ సర్టిఫికేట్ దాఖలు చేయవలెను మరియు అమ్మకము ధర మొత్తము దాఖలు చేయవలెను (టిడిఎస్ నిమిత్తము 1% తగింపు తర్వాత) మరియు అధీకృత అధికారిచే ఇవ్వబడిన 15 పని దినములలోగా బయానా సర్దుబాటు చేస్తూ విజయవంతమైన బిడ్డర్ అమ్మకం ధర మొత్తము దాఖలు చేయవలెను లేదా అధీకృత అధికారిచే సరియైనదని భావించబడినచో పొడిగించబడిన సమయములోగా చెల్లించవచ్చును. అటులకాక విఫలమైనచో ధరావత్తు చేసిన సొమ్ము రద్దు అగును. **(10)** రిజర్వు ధర కంటే తక్కువ యున్న బిడ్డు నిర్ద్వందముగా తిరస్కరించబడును. **(11)** బయానా కొరకు ఒరిజినల్ డిమాండ్ డ్రాఫ్ట్‌లు/పే ఆర్డర్ లేకుండగా దాఖలు చేయబడిన బిడ్డు ఏకమొత్తంగా తిరస్కరించబడును. **(12)** అమ్మకము కొరకు పెట్టబడిన ఆస్తులకు సంబంధించి ఏ వ్యక్తి నుండి ఎటువంటి క్లెయిముల కొరకు **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** లేదా వారి సిబ్బంది ఎటువంటి బాధ్యత వహించరు. **(13)** ఏదేని ఇతర తాకట్టు రుణభారములు బ్యాంక్‌కు తెలియచ్చినవి, ఏమియా లేవు. అయినప్పటికి వేలము చేయబడిన ఆస్తులకు సంబంధించి ఏదేని ధార్, ధారణ, తాకట్టు రుణభారములు లేదా ఎవరేని లేదా ప్రభుత్వానికి ఏవేని బకాయి ఉన్నచో అధీకృత అధికారి లేదా బ్యాంకు ఎటువంటి బాధ్యత వహించరు. ఔత్సాహిక బిడ్డరు చట్టబద్ధ బకాయిలు, ఆస్తిపన్నుల బకాయిలు, విద్యుత్ బిల్లు బకాయిలు చగిరాతో కలుపుకొని ఆస్తి తాకట్టు రుణ భారములకు సంబంధించి బిడ్డర్ వారంతట వారే స్వయంగా విచారణలు జరుపుకొనవలసిందిగా వారిని కోరడమైనది. **(14)** అమ్మకం కొరకు ఖరారు చేయబడిన తేదికి ముందు బ్యాంక్‌కు అంగీకారయోగ్యమైనదిగా రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులు తరపున ఎందరు చేసినచో ఆ బ్యాంక్‌చే ఖర్చు చేయబడిన అన్ని వ్యయములు, ఛార్జీలు మరియు ఖర్చులతోసహా బకాయిలు చెల్లించు చేసినచో ఆస్తి వేలము/అమ్మకం రద్దు చేయబడును. అధీకృత అధికారి ఆయనకు అంగీకార యోగ్యము కానిచో ఏదేని లేదా అన్ని బిడ్డు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా వాయిదా చేయుటకు/రద్దు చేయుటకు/పొదగించుటకు లేదా నిబంధనల తెలుపకనే వేలము సిబంధనలు మార్పులకు పూర్తి హక్కు కలిగియుండును మరియు ఈ విషయములో అతనిదే తుది నిర్ణయము. **(15)** అమ్మకం సర్టిఫికెట్ బిడ్ దాఖలు చేయబడిన వారి పేరున మాత్రమే జారీచేయబడును. **(16)** తదుపరి వివరముల కొరకు ఏ పని దినములందైనను కార్యాలయ పని వేళ